RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 98 | మార్చి 6, 2025 | వెల : రూ.3-00

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ.. నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379



## ఎమ్మెల్యేకే బురిడీ..!

### శాసనసభ్యుడికి సైబర్ కేటుగాళ్ల న్యూడ్ కాల్

- స్క్రీన్ రికార్డ్ చేసి డబ్బులు డిమాండ్.. పోలీసులకు ఎమ్మెల్యే ఫిర్యాదు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేముల వీరేశం సూచన

**వేద న్యూస్, నల్లగొండ :**

ఆయన ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి.. నిత్యం ప్రజలతో సంభాషిస్తూ.. ప్రజల్లో ఉండే బాధ్యతాయుతమైన నాయకుడు. అయితేనేం సైబర్ కేటుగాళ్లు అవేమీ పట్టించుకోకుండా ఏకంగా శాసనసభ్యుడినే టార్గెట్ చేశారు. తెలిసి చేశారో.. తెలియక చేశారో.. తెలియదు కానీ, ఏకంగా ఎమ్మెల్యేనే బురిడీ కొట్టించబోయి బోల్తా పడ్డారు. వివరాల్లోకెళితే.. తాజాగా నల్లగొండ జిల్లా నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సైబర్ నేరగాళ్ల నుంచి ఓ వీడియో కాల్ వచ్చింది. అయితే, సాధారణంగా ఎవరైనా ప్రజలు ఏదైనా సమస్యపైన ఫోన్ చేశారు కావచ్చునుకుని ఎమ్మెల్యే వీరేశం ఫోన్ అటెండ్ చేశారు. అంతే.. వెంటనే స్క్రీన్‌పై

నగ్నంగా వీడియో రికార్డు కావడం స్టార్టయింది. అది సైబర్ కేటుగాళ్ల పని అని గుర్తించి.. ఫోన్ కట్ చేశాడు. అయినా వెంటనే ఆయనకు స్క్రీన్ రికార్డు చేసిన న్యూడ్ వీడియోను సైబర్ నేరగాళ్లు పంపారు. డబ్బులు ఇవ్వకుంటే సోషల్ మీడియాలో వీడియో పెడతామంటూ బెదిరించారు. వాట్సాప్ ద్వారా ఎమ్మెల్యేకు బెదిరింపు సందేశాన్ని సైబర్ నేరగాళ్లు పంపారు. ఈ నగ్న వీడియో కాల్ బెదిరింపులపై పోలీసులకు ఎమ్మెల్యే వీరేశం వెంటనే ఫిర్యాదు చేశారు.

ఈ ఘటనపై ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ.. పోలీసుల సలహాతో సైబర్ నేరగాళ్ల నంబర్‌ను బ్లాక్ చేశామని చెప్పారు. సైబర్ ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు. ఆ నంబర్ మధ్యప్రదేశ్ నుంచి వచ్చినట్టు సీఐ తెలిపారని, అది సైబర్ నేరగాళ్ల

మిగతా 4వ పేజీలో..

- ఆధునీకరించబడి..ఆలోచనలతో పుట్టుకొచ్చిన బీసీలం
- ప్రభుత్వం చేసిన కులగణన చిత్తుకాగితంతో సమానం
- అందుకే దాని తగలబెట్టాం
- సర్వే తప్పని నిరూపించేందుకు నేను సిద్ధం
- నా సస్పెండ్ తో బీసీ ఉద్యమం ఆగిపోదు
- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న




# మేము వెనకటి బీసీలం కాదు..

**వేద న్యూస్, హైదరాబాద్ :**

కాంగ్రెస్ పార్టీ నన్ను సస్పెండ్ చేసిన సస్పెన్షన్ ఆర్డర్ ఇది..ఈ సస్పెన్షన్ తోనే బీసీలకు రాజ్యాధికారం ఎట్లా రావాలో దీనితో చూపిస్తాం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు పంపించడం ద్వారా ఏదో జరిగిపోతుందని.. ఇక బీసీ ఉద్యమం ఆగిపోతది.. బీసీలు ఇంకెవరు మాట్లాడరు.. అనేటు వంటి భ్రమలు మీకుంటే అలాంటివి తొలగించుకోండి.. మేం వెనకటి బీసీలం కాదు.. ఆధునీకరించబడి.. ఆలోచనలతో పుట్టుకొచ్చిన బీసీలం...ప్రభుత్వం చేసిన కులగణన చిత్తుకాగితంతో సమానం, అందుకే దానిని తగలబెట్టడం జరిగింది.. బీసీల సంక్షేమం కోసం చేసిన ఈ పని తప్పయితే ఇదే పని వేయి సార్లు చేస్తం..అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాదులోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో తీన్మార్ మల్లన్న మాట్లాడారు. కులగణనలో అగ్రవర్ణాలను ఎక్కువగా చూపించారని, ఈడబ్ల్యూఎస్ రక్షించుకోవడానికే కుట్ర పన్నారని మల్లన్న ఆరోపించారు. కాంగ్రెస్ లో ఉంటే ప్రశ్నిస్తున్నాననే సస్పెండ్ చేశారని అన్నారు. తనను బహిష్కరించినంత మాత్రాన బీసీ ఉద్యమం ఆగదని అన్నారు. బీసీ కులగణన తప్పుల తడక అని, అలాంటి చిత్తు కాగితాలను కాల్చడం తప్పా అని మల్లన్న ప్రశ్నించారు. కులగణనలో అగ్రవర్ణాలను ఎక్కువగా చూపించారని ఆరోపించారు. బీసీ వర్గాలను అణిచిపెట్టే ప్రయత్నం చేశారని, ఈడబ్ల్యూఎస్ రక్షించుకోవడానికే ఇలా కుట్ర పన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కులగణన సర్వేకు బాధ్యత నాది అని సీఎం ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు. సర్వే తప్పని నిరూపించేందుకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డిపై కోమటిరెడ్డి బ్రదర్స్ అనేక విమర్శలు చేశారని గుర్తు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కి ఒక న్యాయం, తనకొక న్యాయమా అంటూ ప్రశ్నించారు. అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకే ఉంటుందా, బీసీలకు ఉండదా అని అడిగారు. తన సస్పెన్షన్‌తో బీసీల పోరాటం ఆగదని,

మిగతా 4వ పేజీలో..



## హ్యాట్సాఫ్ పోలీస్

### సకాలంలో విద్యార్థిని పరీక్షా కేంద్రానికి చేర్చిన మడికొండ పోలీసులు

**వేద న్యూస్ మడికొండ :**

ఇంటర్మీడియట్ పరీక్ష రాసేందుకు ఓ విద్యార్థి కాజీపేట లోని క్షేత్ర కళాశాల సెంటర్లో రాయాల్సి ఉంది. కానీ ఆ విద్యార్థి తప్పుగా మడికొండ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలకు వెళ్ళాడు. అక్కడ కంగారు పడుతు కనిపించిన విద్యార్థిని గమనించిన మడికొండ ఇన్స్ స్పెక్టర్ కిషన్ వెంటనే స్పందించి కానిస్టేబుల్ సహాయంతో ద్విచక్ర వాహనంపై సకాలంలో సరైన సెంటర్ కి చర్చ. దీంతో పలువురు పోలీసులను అభినందించారు.

## జర్నలిస్టులకు ప్రమాద బీమా అభినందనీయం

**వేద న్యూస్, భూపాలపల్లి జిల్లా :**



జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి,కోశాధికారి గా సంగెమ్ శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి,బొల్లపెల్లి.జగన్,ఈసి సభ్యుడు కె.దేవేందర్ మీడియా ఇంచార్జి కార్యూరి సతీష్.. తదితరులు పాల్గొన్నారు.




## మధ్య వర్తిత్వం వ్యవస్థపై హైకోర్టు ఫోకస్..!

**వేద న్యూస్, హన్మకొండ :**

కుటుంబ,ఆస్తి తగాదాలు కోర్టు మెట్లు ఎక్కకుండా ఉండేందుకు మద్యవర్తిత్వం ద్వారానే సమస్యలకు పరిష్కారానికి మార్గం ఏర్పడుతుందని జిల్లా లీగల్ సెల్ అథారిటీ చైర్మన్,వరంగల్ జిల్లా జడ్జీ విబి నిర్మల గీతాంబా అభిప్రాయపడ్డారు.మధ్య వర్తిత్వం వ్యవస్థను పెద్ద ఎత్తున అమలు పర్చుడానికి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజన్ పాల్ శ్రీకారం చుట్టారని గీతాంబా తెలిపారు.ఇప్పటికే సమాజంలోని అనేక సామాజిక రుగ్మతలు, క్షణికావేశం వల్ల జరిగే అనర్థాలను స్థానికంగా పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించబడుతున్నా ఇంకా చట్టాలపై అవగాహన పెంచి కోర్టు మెట్లు ఎక్కకుండా మధ్యమర్తిత్వ వ్యవస్థను పటిష్టం చేయడానికి న్యాయస్థానాలు కంకణం కట్టుకున్నాయని గీతాంబా పేర్కొన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారుల మధ్య పగలు, పట్టింపులు, ప్రతీకారాలు, కక్షపూరిత చర్యలకు తావు ఉండదని గీతాంబా స్పష్టం చేశారు.ఏలాంటి ప్రయోజనం చూసుకోకుండా సామాజిక సేవా ధృక్పథం కలిగిన వివిధ సామాజిక వర్గాల నుండి హన్మకొండ,వరంగల్ జిల్లాల లీగల్ సెల్ అథారిటీ న్యాయ సలహాదారులను ఎంపిక చేయడం జరిగింది ఆమె తెలిపారు.వీరి సహకారంతో మరికొన్ని చిన్నచిన్న తగాదాలు కోర్టు మెట్లు ఎక్కకుండా ఉంటే అంతే చాలు అని ఆమె అన్నారు.ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతున్న కక్షిదారులకు లోక అదాలత్ ద్వారా రాజీ కుదిర్చి కేసులను పరిష్కరిస్తున్నామని,ఈ ప్రక్రియ ద్వారా అసలు ప్రజలు పోలీస్ స్టేషన్లు,కోర్టుల చుట్టూ తిరగకూడదనే లక్ష్యంతో మధ్యవర్తిత్వం మార్గాన్ని ఎంచుకున్నామని గీతాంబా తెలిపారు. హన్మకొండ,వరంగల్ జిల్లాల నుండి ఎంపిక చేసిన న్యాయ సలహాదారులకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ ఆదేశాల మేరకు చట్టాలపై అవగాహన సదస్సులు కూడా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.ఈ నెల 8 వ తేదీ ఉదయం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మధ్యవర్తుల సదస్సుకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ హాజరవుతారని అన్నారు. సమాజంలో నిత్యం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న న్యాయ సలహాదారులు ఈ సదస్సులో పాల్గొనాల్సిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్,మాతంగి రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముదాషీర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్కోఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు సుమారు రూ.34 లక్షల విలువ గల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన ఒక కారు తనీఖీ చేశారు. ఆ కారులో పురుగు మందల డబ్బాలను గుర్తించిన పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైన భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితుడు భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్కోఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్ లోని చర్లపల్లి ప్రాంతంలో నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకున్నారు. పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు

మిగతా 4వ పేజీలో..

## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు
# కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాలయోగి

విజయవాడ : తెలుగుదేశం నేత, లోక్ సభ తొలి దళిత స్పీకర్‌గా సేవలందించిన దివంగత జీఎంసీ బాలయోగి వర్థంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్థానిక నేతలతో కలసి గొల్లపూడి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ, సామాన్య దళిత రైతు కుటుంబంలో జన్మించిన బాలయోగి స్పీకర్ స్థాయికి ఎదిగారని కొనియాడారు. బాలయోగి తనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి అత్యంత ఆత్మీయుడుగా, కోనసీమ అభివృద్ధికి బాలయోగి చేసిన కృషి ఆయనను ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిపిందన్నారు. 1991లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారని, 1996-98 మధ్య ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన.. ఉన్నత విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, 1998 మార్చి 24న లోక్ సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ప్రస్తుతం వారి కుమారుడు అమలాపురం పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ కు కేంద్ర పర్యావరణ శాఖ షాక్

గుంటూరు : గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ కు కేంద్ర పర్యావరణ శాఖ షాక్ ఇచ్చింది. పర్యావరణ అనుమతుల రద్దు చేస్తున్నట్లు పర్యావరణ శాఖఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్ ను వైసీపీ నేత అంబటి మురళీకృష్ణ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అనుమతులు లేవని ఏపీ పీసీబీ అధికారులు ఇప్పటికే స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలో గుంటూరు నగరపాలక సంస్థ పనులు నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చింది.

# భవిష్యత్ తరాలతోనే భావిభారతం:కేఎల్ఆర్

మహేశ్వరం : మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం కన్న కలలను నిజం చేయాలంటే నేటి విద్యార్థులు భవిష్యత్ పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యక్తులుగా మారాలని మాజీ ఎమ్మెల్యే, లీడ్ ఇండియా అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్ మండలం యల్లాయిగూడలోని విజయలక్ష్మి మెమోరియల్ స్టోన్ బ్రిడ్జి స్కూల్ లో జరిగిన నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. విద్యార్థులకు పలు సూచనలు చేశారు కేఎల్ఆర్. పేదరికం పోవాలన్నా చదువు ఒక్కటే మార్గమని లక్ష్మారెడ్డి సూచించారు. గొప్ప గొప్ప చదువులు చదివి విదేశాలకు పోకుండా మన దేశానికి సేవ చేసి... అగ్రదేశాల నిపుణులు సైతం భారత్ కు వచ్చి పని చేసేలా చేయాలని భవిష్యత్ తరాలకు లక్ష్మారెడ్డి సూచించారు. ఈ స్కూల్ లో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచితంగా విద్యనందించటం అభినందనీయమని యాజమాన్యాన్ని కిచ్చెన్న కొనియాడారు. విజయానికి పేదరికం అడ్డుకాదన్న కేఎల్ఆర్... మంచి ఆలోచనలు, పాజిటివ్ థృక్పథంతో ముందు వెళ్లాలని సూచించారు. ఏదైనా సాధించాలన్న తపన చిన్నతనం నుంచే ఉండాలని.. దానిపై ధ్యాస పెట్టి రోజూ మననం చేసుకోవాలని... పుస్తకాల్లో రాసుకోవాలని విద్యార్థులకు కిచ్చెన్న తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సైతం వారిలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి ఆదిశగా ప్రోత్సాహించాలని కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ప్రతినిధులు, స్కూల్ యాజమాన్యం, టీచర్లు పాల్గొన్నారు. కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా లక్షల మంది విద్యార్థులకు లీడ్ ఇండియా నైపుణ్య శిక్షణ ఇవ్వటం సంతోషమని టీచర్లు అన్నారు.

# పోసాని చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

అమరావతి : ఇటీవల అరెస్టయిన పోసాని కృష్ణ మురళీ చుట్టు కేసుల ఉచ్చు బిగుస్తుంది. ఏపీ వ్యాప్తంగాపోసానికృష్ణమురళిపై నమోదైన కేసులవివరాలు పోలీసులు సేకరిస్తున్నారు. పోసానిపై 30కి పైగా ఫిర్యాదులు, 14 కేసులు నమోదు అయినట్లు సమాచారం. నరసరావుపేట, బాపట్ల, అనంతపురం, యాదమరి, పుత్తూరు, విజయవాడ, పాలకొండ, పాతపట్నంలో పోసానిపై కేసులు నమోదయ్యాయి. నరసరావుపేట పీఎస్లో నమోదైన కేసులో ఇప్పటికే పీటీ వారెంట్పై విచారణ ప్రారంభమయింది.

# ఆస్తి కోసం కన్నతల్లిని హతమార్చిన కసాయి కొడుకు

హైదరాబాద్ : ఆస్తి కోసం ఒక కసాయి కొడుకు కన్నతల్లినే హతమార్చాడు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని డివినో విల్లాస్ లో ఘటన జరిగింది. కార్తిక్ రెడ్డి (26) మద్యానికి బానిసై ఆస్తి కోసం కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడేవాడు. తల్లి రాధిక (52)పై కత్తితో దాడి చేసి హత్య చేసాడు. నిందితుడు కార్తీక్ రెడ్డి పోలీసుల అదుపులో వున్నట్లు సమాచారం

## ప్రేమకు అడొస్తుందని ప్రియురాలితల్లిపై
# దాడి చేసిన ప్రేమోన్మాది

కరీంనగర్ : రామడుగు మండలం వన్నారం అనుబంధ గ్రామమైన సుద్దాలపల్లిలో తమ ప్రేమకు అడొస్తుందనే కారణంగా ప్రియురాలి తల్లి చామంతిపై దాడి చేసి గొంతు నులిమి చంపడానికి ప్రేమోన్మాది ప్రయత్నం చేశాడు. సుద్దాలపల్లి గ్రామానికి చెందిన దూట రాజ్ కమార్, జాడి సుస్మిత గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. కూతురు ప్రేమను తల్లిని చామంతి వ్యతిరేకిస్తు సుష్మితను మందలించింది. పక్షవాతంతో మంచం పట్టిన తండ్రి పరిస్థితి వివరించి కూతురు మనసు మార్చాలని యత్నించారు. మరొక వ్యక్తితో నిశ్చితార్థం జరుగుతుందని తెలుసుకున్న నిందితుడు రాజ్ కుమార్ తమ ప్రేమకు అడ్డు వస్తుందనే నెపంతో ఎలాగైనా చామంతిని చంపాలనే కసితో బహిరంగంగానే తీవ్రంగా కొట్టాడు. గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశాడు. స్థానికులు రాజ కుమార్‌ను అడ్డుకోవడంతో ప్రాణాపాయం నుంచి చామంతి బయటపడ్డారు. చామంతి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వీడియో ఎవిడెన్స్ తో రాజ్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# రామజపంతో మారుమోగిన ఆంజనేయ స్వామి ఆలయాలు

జగిత్యాల : జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం పరిధిలో ఆంజనేయ స్వామి ఆలయాలు శ్రీరామ నామ జపంతో మారుమోగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 41 రోజుల ముందు మండల దీక్షను స్వాములు స్వీకరించారు. జిల్లా సరిహద్దు లో గల గండి హనుమాన్ ఆలయం కు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాదు, ఆదిలాబాద్ జిల్లా లకు చెందిన దీక్ష పరులు ఉదయం నుండి దీక్షలు చేపట్టారు. అటు మెట్ పల్లి పట్టణం లోని, కాశీ బాగ్, స్వయంభు హనుమాన్, అభయాస్త హనుమాన్ ఆలయాలు ఆంజనేయ స్వామి దీక్షాపరులతో కిటకిటలాడాయి. ఆలయాల అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి దీక్షా స్వాములకు మాలాధారణ వేశారు. అనంతరం 41 రోజుల పాటు స్వాములు తీసుకోవలసిన నియమ నిబంధనలను వివరించారు. దీక్ష పరులతో ఆలయాలు భక్తి భావంతో పాటు కాషాయవర్ణంగా మారాయి.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నల్లగొండ : నకిరేకల్ శివారులో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై తాటికల్లు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. తుమ్మల పెన్పహాడ్ గ్రామానికి చెందిన ప్రభు (26) మరో మహిళ మృతి చెందారు. సూర్యాపేట నుండి హైదరాబాదుకు బైక్ పై వెళ్తున్న వారిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. మృతదేహాలను నకిరేకల్ ప్రభుత్వ హాస్పటల్ మార్చురీకి తరలించిని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన మిస్టరీగా మారింది. మృతుడు ప్రభు కొంతకాలంగా భార్యతో గొడవలు పడుతున్నారు. ఈ క్రమంలో మరో మహిళతో రోడ్డు ప్రమాదంలో మరణించడం వెనుక మృతుడి తల్లి మంగమ్మ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. రాత్రి 9 గంటల ప్రాంతంలో సూర్యాపేటలో దావత్ ఉందని బైక్పై వెళ్ళాడు. కిరేకల్ వైపు ఎందుకు వచ్చాడో కొడుకుతో పాటు మరణించిన మహిళ ఎవరో తెలియదని మంగమ్మ అంటోంది.

# కార్మిక వర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**- ఆర్జీ టు వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్ - ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు**
**- ఓసిపి త్రీ మేనేజర్ కు వినతి పత్రం సమర్పణ - సమస్యలపై సానుకూలంగా స్పందించిన మేనేజర్**

సింగరేణి : సింగరేణి కార్మిక వర్గాన్ని కంటికి రెప్పొలె కాపాడుకుంటాం,, వారి సమస్యల పరిష్కారం కోసం ఎక్కడి దాకైనా వెళ్లడానికి ఐ ఎన్ టి యు సి పక్షాన మేము సిద్ధంగా ఉన్నామని ఐ ఎన్ టి యు సి ఆర్జి టు వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ స్పష్టం చేశారు. ఈ మేరకుఓసిపి త్రీ లో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలపై మేనేజర్ భరత్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలోని సింహభాగం ఉత్పత్తిని అందిస్తున్న ఓసిపి త్రీ కార్మికులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఓసిపి లోని సమస్యలను పరిష్కరించడం ద్వారా ఉత్పత్తి సైతం పెరుగుతుందని ఆయన అధికారులకు సూచించారు. ముఖ్యంగా డంపర్ల యొక్క సస్పెన్షన్లు పూర్తిగా చెడిపోయినందున కార్మికులకు తీవ్రమైన నడుము నొప్పులు వస్తున్నాయన్నారు. దీంతో కార్మికులు రెగ్యులర్గా డ్యూటీలు సైతం చేయలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపోతే హాల్ రోడ్ల పరిస్థితి కూడా కొంత ఇబ్బందిగా మారిందన్నారు. దుమ్ము, ధూళి నివారణకై సరిపడ ట్యాంకర్లను , గ్రేడర్లను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి మిషనరీ కి సంబంధించి క్యాబిన్లకు ఉన్నటువంటి విండోస్ ను, బీడింగ్లను ఏర్పాటుచేసి ఏసీలు పనిచేసేలా చూడాలన్నారు .ఇకపోతే 60 పార్కింగ్ యార్డులో రెస్ట్ సెల్టర్ ను ఏర్పాటు చేయడంతో పాటు డస్ట్ క్లీనర్ యంత్రాన్ని సైతం ఏర్పాటు చేయాలన్నారు. డ్రిల్ ఆపరేటర్లకు సంబంధించి డ్రిల్లులకు అన్ని విధాల మరమ్మత్తులు చేపించడంతోపాటు వారికి



ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ కొరత లేకుండా చూడగలరాన్నారు. పేస్ టుకు సంబంధించి సరిపడా మ్యాన్ పవర్ ను కేటాయించాలన్నారు. అన్ని డంపర్లకు షెడ్యూల్ ప్రకారం వాటర్ సర్వీసింగ్ చేపించాలన్నారు.అదేవిధంగా ఓసిపి లోని జనరల్ మజ్దూర్లను ఒక పనికి కేటాయించిన తర్వాత మరొక పనికి కేటాయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫేస్ టు లో కన్వేయర్ ఆపరేటర్లుగా యాక్టింగ్ చేస్తున్న వారిని ప్రమోషన్స్ ఇచ్చేలా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. టెక్నీషియన్లకు సరిపడా టూల్సును అందించాలన్నారు. వేసవికాలం సమీపిస్తున్నందున ట్రిప్మెన్లకు సరిపడ రెస్ట్ సెల్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రెస్ట్ హాల్లో దుమ్ము ధూళి, కోతుల బెడద ఉన్నందున పాడైపోయిన విండోస్ ను తొలగించి కొత్త కిటికీలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలు విన్న ఓసిపి 3 గని మేనేజర్ భరత్ కుమార్ మాట్లాడుతూ సత్వరమే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అంతకుముందు ఓసిపి త్రీ కి చేరుకున్న వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, కేంద్ర ప్రధాన కార్యదర్శి అక్రమ్ వెంట సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించుటకై కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాయింట్ సెంటర్ సెక్రటరీ దశరథం గౌడ్, కేంద్ర నాయకులు సాలిగామ మల్లేష్ తో పాటు ఇతర కేంద్ర, డివిజన్ నాయకులు సంపత్ రెడ్డి, రవీందర్,భీముని సత్యనారాయణ,కొక్కిరాల శ్రీనివాస్,ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య, ఇట్ల శ్రీనివాస్, వేల్పుల తిరువతి రెడ్డి,గుర్రం రవి,మల్లికార్జున్, పెగడపల్లి శ్రీను, గాజుల రామచందర్, పోచంపల్లి మధు ,చేరాలు, జనార్దన్ రెడ్డి తో పాటు తదితర కార్మికులు ఉన్నారు.

# రేవంత్ పాలనా తీరును నిరసిస్తూ.. వికలాంగుల నిరసన


నల్గోండ : పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ నల్గొండ జిల్లా మునుగోడులో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో ముక్కు నేలకు రాసి వికలాంగుల వినూత్న నిరసన పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటం కొనసాగుతుందని రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. మునుగోడు లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ సంఘం నేతలతో కలిసి ముక్కు నేలకు రాసి వినూత్న నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కులపరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో సకలాంగుల పాలకుల చేత వంచించబడి అభివృద్ధికి నోచుకోని అట్టడుగున ఉన్న ఏకైక సామాజిక వర్గం వికలాంగుల సామాజిక వర్గమని సకలంగుల రాజకీయ నాయకులు వికలాంగులను కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటూ అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ వికలాంగుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడకపోవడంతో సకలాంగుల పాలకుల పాలనలో తమకు సంక్షేమం జరగదని గుర్తించే పంచాయతి నుంచి పార్లమెంట్ వరకు వికలాంగుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతున్నామని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని ంఎఅఅ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి నేటికీ హామీనీ నెరవేర్చేందుకు ముందుకు రాకుండా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకుండానే ఎన్నికలకు వెళ్లేందుకు కుట్రలు చేస్తున్న నేపథ్యంలో ఈరోజు ముక్కు నేలకు రాసి మునుగోడులో తమ సంఘం నిరసన తెలిపిందని ఈ నిరసనను చూసి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రావాలని లేకుంటే పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ సాధనకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున తమ పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# పెళ్లిలో గొడవ..యువకుడికి కత్తిపోట్లు

నిర్మల్ : నిర్మల్ మండలం రత్నాపూర్ కాండ్లి తండాలో నిన్న రాత్రి పెళ్లి ఊరేగింపులో గొడవ జరిగింది. శ్రీకర్, రాజు అనే ఇద్దరు యువకులు మధ్య డాన్స్ చేసే విషయంలో ఘర్షణ పడ్డారు. గొడవ, శ్రీకర్ అనే యువకుడిపై రాజు కత్తితో దాడి చేసాడు. ఘటనలో శ్రీకర్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కత్తి అలాగే వుండిపోయింది. పరిస్థితి విషమంగా వుండడంతో , మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. లక్ష్మణచందా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గాలికుంటు వ్యాధులు రాకుండా ముందస్తు నివారణ చర్యలు

కౌతాళం : రైతుకు ఆసరాగా నిలిచే పాడి, పశువులు ఎంతో దోహదపడుతుందని వాటికి గాలి కుంటూ వ్యాధులు రాకుండా ప్రబలకుండా ముందస్తు నివారణ చర్య భాగంగా ఫుడ్ అండ్ మౌత్ వ్యాక్సిన్ వేస్తున్నామని పశు వైద్యులు జగదీష్ పేర్కొన్నారు. సోమవారం కౌతల మండల పరిధిలో వల్లూరు గ్రామంలో ఆవులకు ఎద్దులకు పశువులకు దూడలకుసిబ్బంది వాక్సినేషన్ వేశారు.. వారు మాట్లాడుతూ ఎద్దులకు ఆవులకు పశువులకు గాలుకుంటూ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవడం ఆనందకర విషయమని గాలుకుంటూ వ్యాధులు వచ్చిన పశువులు చాలా హీన స్థితిలో బాధపడుతూ ఉంటాయని నోటిలో పుండ్లు కాళ్లకు గాయాలు అవడం కొన్ని పశువులు చనిపోవడం చాలా బాధాకర విషయమని ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలుగా తీసుకోవడం చాలా మంచి విషయం అని టిడిపి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు అడిగొప్ప గౌడ్ పేర్కొన్నారు. ఒక ఆవు ఒక ఎకరం తో సమానం అని ఇంట్లో ఆవులు పశువులు ఎద్దులు ఉంటే రైతుకు ఆసరాగా నిలస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్. రహీమ్ బాషా..పశు సిబ్బంది కూడా ఉన్నారు



# తెలంగాణలో క్యాస్ట్ పాలిటిక్స్

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. ముఖ్యంగా కులగణన తర్వాత క్యాస్ట్ పాలిటిక్స్ జోరందుకున్నాయి. ఓవైపు బీసీ నినాదం తెరపైకి రాగా.. మరోవైపు మున్నూరు కాపు నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు హాజరవ్వడం గమనార్హం. కాంగ్రెస్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఇంట్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నేతలు సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తీర్మానం చేశారు. అటు నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కులగణనపై పలు సందేహాలు ఉన్నాయని.. ప్రతి గ్రామంలో కులగణన వివరాలు ప్రభుత్వం ప్రదర్శించాలని డిమాండ్ చేశారుమున్నూరు కాపుల జనాభాను ప్రభుత్వం తక్కువ చేసి చూపెట్టిందని నేతలు అభిప్రాయపడ్డారు. అందుకు ప్రత్యేకంగా కులం తరుపున సర్వే కమిటీ వేసుకున్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను కో ఆపరేటివ్ సొసైటీ లాగా తుతూ మంత్రంగా ఏర్పాటు చేశారని.. పూర్తి స్థాయి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలని నిర్ణయించారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. కోకాపేటలో గత ప్రభుత్వం 5 ఎకరాల భూమిని మున్నూరు కాపు భవన నిర్మాణం కోసం ఇచ్చింది. అక్కడ భూమి ఉన్న నేపథ్యంలో దాన్ని సమంతరం చేసి భవన నిర్మాణం చేసుకునేందుకు వీలుగా.. నిధులు పెంచాలని నేతలు కోరారు.మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. తాజా రాజకీయాలపై చర్చించి.. పార్టీలకు అతీతంగా సంఘటితంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు.. మున్నూరు కాపుల ప్రాతినిధ్యం లేకుండా ఏ మంత్రివర్గం లేదని.. కచ్చితంగా మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులకు కోకాపేట్‌లో ఇచ్చిన ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తగిన ప్రాధ్యానత ఇస్తూనే, 10 వేల కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు నేతలు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కనీసం 20 వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశా లు కల్పించాలని తీర్మానించారు. దేవాదా య శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. తమ సత్తా ఏంటో చూపించాలని నేతలందరూ తీర్మానం చేశారు. ఆ సభకు ఛైర్మన్ వీహెచ్, సలహదారుడిగా కేకే వ్యవహరించనున్నట్లు సమాచారం. దీనికితోడు ఉమ్మడి ఏపీలో తమ కమ్యూనిటీకి మంత్రి పదవి ఉండదేని, ఈ ప్రభుత్వంలోనూ అవకాశం ఇవ్వాలని నేతలంతా ప్రభుత్వాన్ని కోరనున్నారు.

విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలన్నది నేతల డిమాండ్. ఆపై ఓ తీర్మానం కూడా చేశారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నది మరొక డిమాండ్. ప్రత్యేకంగా కులం తరపున సర్వే కమిటీ వేసినట్టు తెలుస్తోంది. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలన్నది కొందరు నేతల మాట. తాజా రాజకీయాలపై చర్చించిన వివిధ పార్టీల నేతలు, పార్టీలకు అతీతంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు.దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని.. ప్రభుత్వం కులానికే తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు. మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహణ కోసం మళ్లీ భేటీ కావాలని నేతలు నిర్ణయించారు. ఈ భేటీలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ పైనా చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేసి నిర్ణయం తీసుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తమైంది. రాజకీయ కుట్రలను ఛేదిస్తూ.. సంఘటితంగా కలిసి పనిచేయాలని నేతలు చర్చించుకున్నారు. మున్నూరు కాపు నేతల సమావేశం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఓరకంగా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారనే చర్చ జరుగుతోంది. తమ సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# రంజాన్ టైమ్ లో హలీం స్పెషల్ ఏంటంటే...

నిజామాబాద్ : హలీం.. రంజాన్ మాసంలో చాలా స్పెషల్. ఇతర సమయాల్లో హలీం లభించినా.. ఈ మాసంలో బాగా డిమాండ్ ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ముస్లిం పెద్దలు చెబుతున్నారు. అలాగే దీని తయారీ విధానం, తినడం వల్ల వచ్చే లాభాల గురించి తెలుసుకుందాం.. హలీం.. దీని పేరు వినగానే నోరూరుతుంది. ఇది రంజాన్ మాసంలో చాలా స్పెషల్. హైదరాబాద్‌లో ఇది ప్రాచుర్యం పొందింది. ఇరాన్, పాకిస్తాన్, టర్కీ వంటి దేశాల్లో దీనికి డిమాండ్ ఎక్కువ. నిజాం పరిపాలన కాలంలో ఇది హైదరాబాద్‌కు చేరిందని చెబుతారు. నిజామీ ఆస్థానంలో ఉన్నతాధికారి అయిన సుల్తాన్ సైఫ్ నవాజ్ జంగ్.. హైదరాబాద్‌లో హలీమ్‌ను ప్రాచుర్యంలోకి తెచ్చారని చరిత్ర చెబుతోంది. మొదట చార్మినార్‌కు సమీపంలోని కంటోన్మెంట్ ప్రాంతంలో సైనికులకు ఫిల్లింగ్ డిష్‌గా దీన్ని ఉపయోగించారు. ఆ తర్వాత కాలక్రమంలో ఇది రంజాన్ వంటకంగా ప్రజాదరణ పొందింది.మొదటగా గోధుమలు, బార్లీ, కాయధాన్యాలను రాత్రంతా నానబెట్టాలి. తరువాత మాంసాన్ని చిన్న ముక్కలుగా కట్ చేసి సుగంధ ద్రవ్యాలతో ఉడికించాలి. నానబెట్టిన గోధుమలు, బార్లీ, కాయధాన్యాలను మెత్తగా చేసి ఉడికించిన మాంసంలో కలపాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి వేసి బాగా ఉడికించాలి. హలీం చిక్కగా తయారైన తరువాత దానిపై వేయించిన ఉల్లిపాయలు, జీడిపప్పు, కొత్తిమీరతో అలంకరించాలి.రంజాన్ మాసంలో రోజంతా ఉపవాసం ఉన్న తరువాత హలీం తినడం వల్ల శరీరానికి కావలసిన శక్తి లభిస్తుంది. హలీం చాలా పోషకమైన ఆహారం. ఇందులో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. రంజాన్ మాసంలో హలీంను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి తినడం ఒక సంప్రదాయం. హలీం రుచికరమైన, పోషకమైన వంటకం. రంజాన్ మాసంలో తినడానికి అనుకూలంగా ఉంటుంది.హలీంలో కేలరీలు అధికంగా ఉంటాయి కాబట్టి ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. రంజాన్ మాసంలో ఉపవాసం తర్వాత హలీం తినడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. హలీంలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. హలీంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది.హలీం హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. హలీంలో కాల్షియం, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. హలీంలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. హలీంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. హలీంలో ఉండే పీచు పదార్థం, పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.హలీంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి కండరాల అభివృద్ధికి సహాయపడతాయి. హలీంలో ఉండే పోషకాలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. హలీంను మితంగా తీసుకోవడం వల్ల ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఎక్కువగా తింటే సమస్యలు కూడా రావొచ్చు అని వైద్యులు చెబుతున్నారు.

# నీటి సమస్యలకు జలమండలి చెక్

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో సమ్మర్ టెన్షన్ మె?దలైంది. ఎండా కాలం వచ్చిందంటే చాలా ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడుతుంది. గతేడాది ట్యాంకర్లతో కొందరు నీటికి తెప్పించుకున్నారు. ఈ ఏడాది కూడా పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఇప్పుడే ట్యాంకర్లతో నీటిని తెప్పించుకున్నారు. కొందరు అధిక డబ్బులు చెల్లించి మరీ ట్యాంకర్లతో నీటిని తెప్పించుకుంటున్నారు. అయినా కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత ఉంటుంది. బస్తీల్లో అయితే నీటి సమస్య మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జలమండలి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఉస్మాన్‌సాగర్ నుంచి హైదరాబాద్ నగరానికి నీటిని తరలించేందుకు ప్రస్తుతం ఉన్న కాండ్యూట్‌కు సమాంతరంగా మరో పైపులైను ఏర్పాటుకు రెడీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి అదనంగా నీటిని తీసుకునేందుకు వీలుగా సమాంతరంగా కొత్త పైపులైన్‌ను ప్రతిపాదించారు. దాదాపు 14.5 కిలోమీటర్ల పొడవున కొత్త పైపులైన్ వేయడానికి జలమండలి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు వందేళ్ల క్రితం ఉస్మాన్‌సాగర్ నుంచి రోజుకు 25 ఎంజీడీల నీటిని తరలించే సామర్థ్యంతో పాత కాండ్యూట్‌ను నిర్మించారు. అప్పటి నుంచి నగర అవసరాలకు కాండ్యూట్ ద్వారా నీటిని తరలిస్తున్నారు. ముందుగా ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌కు నీరు చేరుతుంది. అక్కడ జలాలు ఫిల్టర్ చేసి ఆ తర్వాత నగరంలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.కాండ్యూట్ పాతది కావడంతోపాటు దానికి లీకేజీలు భారీగా ఏర్పడ్డాయి. ప్రస్తుతం జలమండలి కాండ్యూట్‌కు మరమ్మతులు చేస్తోంది. రిపేర్లు పూర్తయి లీకేజీలను అరికడితే అదనంగా మరో రెండు ఎంజీడీల నీరు నగరవాసుల అవసరాలకు అందుబాటులోకి వస్తుంది. పాత కాండ్యూట్‌ను కొనసాగిస్తూనే.. కొత్తగా ఉస్మాన్‌సాగర్ నుంచి మరో పైపులైన్ అంశాన్ని మంచి అవకాశంగా జలమండలి భావిస్తోంది. కొత్తగా నిర్మించే పైపులైన్‌ను ఇప్పుడున్న సామర్థ్యంతోనే ఏర్పాటు చేయాలా.. సామర్థ్యం పెంచాలా? అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి గ్రావిటీ ద్వారా సరఫరా కానుండటంతో అతి తక్కువ వ్యయంతో హైదరాబాద్ నగరానికి నీరు అందుబాటులోకి రానుంది.

# ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం కమిటీ



హైదరాబాద్ : చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పడిన హైడ్రా.. అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా మారింది. అయితే.. హైడ్రాను బూచిలా చూపి.. కొంత మంది కొత్త దందాలు మొదలుపెట్టారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు ఎఫ్టీఎల్ విషయంలో అయోమయం నెలకొనగా.. దాన్నే ఆసరాగా చేసుకుని అమాయకులను మరింత భయపెట్టి అందినకాడికి దండుకుంటున్నారు. అమీన్‌పూర్ చెరువు ఎఫ్టీఎల్ సరిహద్దుల నిర్ధారణ పేరుతో జరుగుతున్న దందాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ పేరుతో.. కొంతమంది దందాలకు పాల్పడుతున్నారని.. రసీదులు, వాట్సాప్ మెస్సెజ్‌ల ఆధారాలతో సహా స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన రంగనాథ్.. సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పెద్ద చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణపై హైడ్రా చేస్తున్న కసరత్తును ఆసరాగా తీసుకుని.. ఎవరైనా దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు. నీట మునిగిన లే ఔట్ ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దందాలకు పాల్పడుతున్న వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని బాధితులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. అలాంటి వారిపై హైడ్రా నుంచి కూడా కేసులు పెట్టాలని అధికారులను రంగనాథ్ ఆదేశించారు. అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని రంగనాథ్ స్పష్టం చేశారు. దాదాపు 95 ఎకరాలుండే చెరువు.. 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయంపై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని రంగనాథ్ తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందని పేర్కొన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్టీఎల్ నిర్ధారించనున్నట్టు రంగనాథ్ తెలిపారు. అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. దాదాపు 95 ఎకరాలుండే చెరువు 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయమై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని... ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తి చేస్తామని కమిషనర్ చెప్పారు. జేఎన్‌టీయూ, ఐఐటీ కళాశాలలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుందన్నారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. నిష్పక్షపాతంగా... ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్( ఫుల్ ట్యాంక్ లెవెల్) నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక పట్టాలని సూచించారు. నీట మునిగిన లే ఔట్ల ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల - జేఏసీలో సభ్యులు కావాలంటే రూ. వేయి చెల్లించాలని.. తర్వాత గజానికి రూ. 500లు చొప్పున చెల్లిస్తే ప్రభుత్వ శాఖలలో సర్దుబాట్లు చేయాల్సి ఉంటుందని చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల - జేఏసీ ఛైర్మెన్ గా పరిచయం చేసుకుంటూ.. ఏకంగా ఒక రసీదు పుస్తకాన్ని ప్రచురించి.. చిరునామా(నందూరి) సత్యానారాయణ ఈ దందాలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు. జేఎన్‌టీయూ, ఐఐటీ కాలేజీలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతుందని రంగనాథ్ తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. నిష్పక్షపాతంగా ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక పట్టాలని స్థానికులకు రంగనాథ్ సూచించారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ..?

హైదరాబాద్ : తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే అధికార ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఎప్పుడు ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయోనన్న ఆసక్తి నెలకొనగా.. ఇలాంటి సందర్భంలో అనూహ్య పరిణామం నెలకొంది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై హస్తం పార్టీ వేటు వేసింది. పార్టీ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేసింది. గత కొంతకాలంగా బీసీ నినాదం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న వేదిక దొరికినప్పుడల్లా సొంత పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలతో నిందిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో పాటు.. రేవంత్ రెడ్డి సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే రిపోర్టుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటమే కాకుండా.. ఆ నివేదికను కాల్చేయటం కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో.. పార్టీ నాయకత్వం మల్లన్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటమే కాకుండా క్షమశిక్షణా చర్యల కింద అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇంతవరకు అందరూ ఊహించిందే. కానీ.. ప్రస్తుతం బీసీ రాగం ఎత్తున్న తీన్మార్ మల్లన్న తర్వాత ఏం చేయబోతున్నారు.. ఎలాంటి రాజకీయ ముందడుగు వేయనున్నారన్నది తెలంగాణ పాలిటిక్స్‌లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. గత కొంత కాలంగా తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతుందని సోషల్ మీడియాలో జోరుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో తీన్మార్ మల్లన్న సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించనున్నారా.. లేదంటే మరేదైనా పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారా అన్నది ఉత్కంఠగా మారింది. అయితే.. అన్ని పార్టీల్లోనూ ఉన్నత కులస్థులే ఉన్నారని.. బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా పోతోందంటూ ప్రతిసారి తన గళాన్ని వినిపిస్తున్న తీన్మార్ మల్లన్న.. బీసీ నినాదంతో కొత్త పార్టీ పెట్టనున్నారన్న అభిప్రాయాలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇందుకు బలం చేకూర్చేలా.. ఇప్పటికే "అవసరమైతే బీసీలంతా కలిసి ఓ పార్టీ పెడతాం" అంటూ ఆర్. కృష్ణయ్య, వట్టే జానయ్య లాంటి బీసీ సీనియర్ నాయకులు బహిరంగంగానే ప్రకటనలు చేశారు. దీంతో.. బీసీ నాయకులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు నడుం బిగించిన తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ పెట్టే దిశగానే అడుగులు వేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు జనాలు. అయితే.. గత కొంతకాలంగా తెలంగాణ రాజకీయాల్లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. గత నెలలో నిర్వహించిన వరగంల్ బీసీ సభలోనే తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ ప్రకటిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే.. ఆ ప్రచారం మాత్రం నిజం కాలేదు. కాగా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తనను సస్పెండ్ చేయటంతో.. ఇక ఎలాంటి అడ్డంకులు లేవని.. కొత్త పార్టీ పెట్టటం ఖాయమంటూ ఆయనకు మద్దతిచ్చే వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. బీసీ నినాదం వల్లే కాంగ్రెస్ పార్టీ మల్లన్నను సస్పెండ్ చేసిందని.. బీసీల మద్దతు ఆయనకు ఇప్పటికే కావాల్సినంత వచ్చిందని చెప్తున్న ఆయన మద్దతుదారులు.. కొత్త పార్టీ పెట్టేందుకు ఇదే సరైన సమయమని అభిప్రాయపడుతున్నారు. అయితే.. బీసీ సంఘాల నాయకులతో చర్చించిన తర్వాతే తన రాజకీయ భవిష్యత్‌పై మల్లన్న అధికారికంగా ప్రకటన చేయనున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికర చర్చ కూడా సోషల్ మీడియాలో నడుస్తోంది. తీన్మార్ మల్లన్న గతంలో బీజేపీలో చేరగా.. కొన్ని కారణాల వల్ల బయటికి వచ్చి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీతో దోస్తీ కట్టిన విషయం తెలిసిందే. అయితే.. గత కొంతకాలంగా బీసీ నినాదాన్ని గట్టిగానే వినిపిస్తున్న బీజేపీ పార్టీలోకి.. తీన్మార్ మల్లన్న మళ్లీ వెళ్లే అవకాశం కూడా లేకపోలేదన్న టాక్ వినిపిస్తోంది. ఇది ఒక వాదన అయితే.. తీన్మార్ మల్లన్న తెలంగాణ టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారన్న ఆసక్తికర టాక్ నడుస్తోంది. కొంతకాలంగా తెలంగాణలో టీడీపీ యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుండగా.. సరైన నాయకుడు ముందుకు రావటం లేదు. అయితే..



టీడీపీ ముందు నుంచి బీసీల పార్టీగా పేరున్న నేపథ్యంలో.. రాష్ట్ర అధ్యక్షుడి పదవి కూడా ఖాళీగానే ఉండటంతో.. తీన్మార్ మల్లన్నకు ఇది కలిసొచ్చే అంశమేనన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న? తనదైన శైలిలోనే ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. బీసీ నినాదాన్ని బలంగా వినిపించే దిశగా అడుగులు వేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పలువురు నేతల తీరును సూటిగా ప్రశ్నించటం మొదలుపెట్టారు. కొన్ని వేదికలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటంతో? తీన్మార్ మల్లన్న వ్యవహారం కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. వచ్చేది బీసీ రాజ్యమేనని? ఇందుకోసం ఎక్కడివరకైనా పోరాటం చేస్తామంటూ ప్రకటనలు కూడా చేశారు. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన వివరాలను తీన్మార్ మల్లన్న తీవ్రంగా వ్యతిరేకించారు. బీసీల లెక్కలను తక్కువ చేసే కుట్ర జరిగిందని.. కేసీఆర్ చేసిన సర్వేనే కరెక్ట్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ఆ నివేదికను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఇక వరంగల్ వేదికగా నిర్వహించిన బీసీ సభలో?. ఓ సామాజికవర్గంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ వర్గం వారు గాంధీ భవన్ లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేశారు. ఫలితంగా తీన్మార్ మల్లన్న తీరు? కాంగ్రెస్ పార్టీలో రచ్చకు దారి తీసింది. ఆయనపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు తెరపైకి వచ్చాయి. షోకాజ్ నోటీసులు ఇవ్వగా.. మల్లన్న నుంచి వివరణ రాలేదు. దీంతో ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేయటంతో తీన్మార్ మల్లన్న దారెటు అన్న చర్చ జోరుగా జరుగుతోంది. అయితే బీసీ వాదంతో కొత్త పార్టీ ప్రకటిస్తారనే వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు కొత్త పార్టీ కాకుండా ఓ ప్రాంతీయ పార్టీలో చేరుతారని ఆ పార్టీ పగ్గాలు ఆయన చేతికే వస్తాయన్న అభిప్రాయాలు, విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. ఇవన్నీ కాకుండా?. గతంలో మాదిరిగా తిరిగి బీజేపీ పార్టీలో చేరుతారా..? అన్న ప్రశ్నలు కూడా తెరపైకి వస్తున్నాయి. ప్రస్తుత పరిణామాల మధ్య తీన్మార్ మల్లన్న? బీసీ వర్గాలకు చెందిన మేథావులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై సమాలోచనలు చేస్తున్నారని సమాచారం. అయితే నిజంగానే కొత్త పార్టీ ప్రకటించి జనాల్లోకి వెళ్తారా..? లేక బీసీ సంఘాలతో కలిసి పోరాటం చేస్తారా..? అనేది తేలాల్సి ఉంది..! మరోవైపు.. ముందు నుంచి బహుజన సమాజం కోసమే తన యుద్ధం అంటూ నినదిస్తున్న మల్లన్న.. బీఎస్పీ పార్టీవైపు కూడా అడుగులు వేసే అవకాశాలు లేకపోలేదంటూ సోషల్ మీడియాలో మరో చర్చ నడుస్తోంది. ఇన్ని విశ్లేషణలు, అంచనాల మధ్య.. తీన్మార్ మల్లన్న ఏం చేయబోతున్నారు.. ఎటువైపు అడుగులు వేయనున్నారన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి

## - సామాజిక సేవకులు కర్నే బాబురావు పోరాటం

భద్రాద్రి కొత్తగూడెం : పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మద్యం మాఫియా. మండలంలో మూడు షాపులకు అబ్కారీ శాఖ అనుమతివ్వగా ముగ్గురు మద్యం షాపు యజమానులు సిండికేట్ గా మారి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ఊరూరా మినీ వైన్ షాపులను ఓపెన్ చేశారు. ఎనీ టైం ముందు లభించే విధంగా ఏర్పాట్లు చేసేసుకున్నారు. మద్యంషాపులకు ఒక రేటు.. బెల్టాపులకు ఒక రేటు ఫిక్స్ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. బెల్ట్ షాపులు నడపాలంటే ముందుగా వైన్ షాపులతో ఒప్పందం కుదర్చుకున్నాకే వ్యాపారం సాగించాలి లేదంటే అధికారులతో తనిఖీలు చేయిస్తానంటూ ఓ బినామీ వ్యాపారి మద్యం వ్యాపారంలో సిండి "కేటు" మాయాజాలంలో సాకేతపురి మార్క్ చూపిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. మన వ్యాపారానికి సహకరించుకుంటే మీ మీ బెల్ట్ సంగతి అంతే అంటూ బెల్ట్ షాపుల నిర్వాహకులకు యజమాని హిత బోధ చేస్తున్నట్లు పలువురు గొలుసు కట్టు దుకాణదారులు మీడియా ముఖంగా ఆవేదన వెల్లడించారు. కాగా ఆయన కను సన్నల్లోనే మద్యం సిండికేట్ దందా సాగుతుండగా అడ్డుకోవాల్సిన అధికారులు సైతం జీ హుజూర్ అంటూ ఆయనకి వత్తాసు పలుకుతూ తనిఖీలు మరసి ఆ సిండికేట్ సాకేతపురి ఇచ్చే నెలవారి మామూళ్లకే అలవాటు పడి ఆయన కనుసన్నల్లోనే అధికారులు పనిచేస్తున్నట్లుగా స్పష్టం అర్థం అవుతోంది. మండలంలో సాగుతున్న మద్యం సిండికేట్ వ్యాపారంపై పలు పత్రికలు వరుసగా కథనాలు ప్రచురించడమే కాకుండా అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అధికారులు చర్యలు తీసుకుంటామని చెబుతున్నా ఇప్పటి వరకు షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదంటే విధుల్లో వారి వైఖరి ఏంటో స్పష్టంగా అర్థమవుతుంది.

**ఒప్పందం ఓపెన్ సీక్రెట్ :**

మద్యం వ్యాపారులకు అబ్కారీ అధికారులకు అండర్ స్టాండింగ్ కుదిరిందనే ప్రచారంతో పాటు మండలంలో మద్యం వ్యాపారులకు బెల్ట్ షాపుల నిర్వహాకులకు లెక్క కుదిరిందని సమాచారం. మద్యం వ్యాపారం ఎలా చేసినా అడిగేందుకు అధికారులు అడ్డురారని నేను చూసు కుంటానని మద్యం డాన్ అశ్వాపురం "పెద్దన్న" అభయం ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం . తమకు అడ్డు లేనప్పుడు ఎవరేం చేస్తే ఏంటీ అనే విచ్చల విడితనంతో మండలలో మద్యం సిండికేట్ రెచ్చిపోతోంది.

**మద్యం కల్తీ కూడా జరుగుతోందా...?**

మండలంలో మద్యం కల్తీ కూడా జరుగుతోందని కొంత మంది మందు బాబులు ఆరో పిస్తున్నారు. ఎక్కువ ధరలు కలిగిన మద్యం సీసాల్లో నీళ్లతోపాటు చీప్ లిక్కర్ మందును నింపుతూ కల్తీ దందా చేస్తున్నారంటూ పేర్కొంటుండటం గమనార్హం. లిక్కర్ కంపెనీల నుంచి నాణ్యతతో వస్తున్న బాటిళ్లు, అధిక ధరలు కలిగిన మద్యం సీసాలను కల్తీ చేస్తున్నారంటూ చెబుతుండటం గమనార్హం. ఈ సీసాల మూతలను ఒడుపుతో తొలగించి అందులో నుంచి కొంత మద్యాన్ని పక్కనబెట్టి ఆ స్థానంలో తక్కువ ధర ఉన్న చీప్ లిక్కర్ ను మిక్స్ చేస్తున్నారంటూ చెబుతున్నారు. వాసన రాకుండా స్పిరిట్ కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**బెల్ట్ షాపులపై ఆబ్కారి శాఖ మౌనామేలా ..?**

ఆబ్కారి శాఖ కేవలం గుడుంబా పై మాత్రమే దాడులు నిర్వహిస్తారా? పట్టణాలు, పల్లెల నడి బోడ్డులో ఉండి పచ్చని కాపురంలో చిచ్చు పెట్టిటే బెల్ట్ షాపులు మాత్రం కనబడావా? అని పలు ప్రజాసంఘాల నాయకులలు ముక్తకండంతో ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మణుగూరు ఆబ్కారి శాఖ అధికారులు నిద్ర బత్తు వదిలి బెల్ట్ షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు. అశ్వాపురం మద్యం బెల్ట్ షాపులపై ఎన్నో పత్రికల్లో సైతం వార్తలు వచ్చిన మణుగూరు ఆబ్కారి శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై సిండికేట్ కి ప్రత్యక్షంగానే ఆబ్కారి శాఖ అధికారులు మద్దతు తెలుపుతున్నారని పలు అనుమానాలు సైతం ప్రజల్లో నెలకొన్నాయి.

# ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు

## - భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపెల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు అమలు
## - మధ్యాహ్న భోజనం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ

పెద్దపల్లి : ఆన్ లైన్ ద్వారా మధ్యాహ్న భోజన చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశా ఖ కార్యదర్శి యోగితా రాణ అన్నారు. హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డితో కలిసి మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపు పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణ మాట్లాడుతూ ట్రెజరీ ద్వారా మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు ప్రక్రియ ఆలస్యం అవుతుందని, నేరుగా ఆన్ లైన్ నుంచే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించేందు కు గల అవకాశాలను విద్యాశాఖ పరిశీలిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఆన్ లైన్ బిల్లులో చెల్లింపు ప్రారంభిస్తు న్నామని ఆమె తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాలలో ముందుగా ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని, నెలరోజుల పాటు ఆ మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన బిల్లులను ఆన్ లైన్ ద్వారా త్వరితగతిన చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చెల్లింపులు జరపడానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండలో ఘనంగా భగవాన్ రామకృష్ణ

# 190 వ జయంతి వేడుకలు

## ధ్యాన మందిర నిర్మాణానికి యాభై వేల చెక్కును అందజేసిన అరుసం రేవతి
## అభినందనలు తెలియజేసిన సేవా సమితి అధ్యక్షులు కటంగూరు ఎస్ ఎన్ రెడ్డి

హనుమకొండ : భగవాన్ శ్రీ రామకృష్ణుల 190వ జన్మదినోత్సవ వేడుకలు శ్రీరామకృష్ణ సేవాసమితి హనుమకొండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురుదేవుల జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం అసంత ఆశ నిలయంలో తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థినులకు మరియు కాజీపేట రైల్వే స్టేషన్ లో నిరుపేదలకు ఉచితంగా డ్రై ఫ్రూట్స్ పండ్లు ఢ చెద్దర్లు పంపిణీ చేయడం జరిగింది. సాయంత్రం స్థానిక ఐ ఒ జౌ రెడ్డి కాలనీలో గల భగవాన్ శ్రీ రామకృష్ణుల ధ్యాన మందిరంలో భక్త సమ్మేళనాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు శ్రీ కట్టంగూరి సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణుల జీవితం భావితరాలకు ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. కె.ఎల్.ఎన్.రెడ్డి కాలనీలో గల భగవాన్ శ్రీ రామకృష్ణుల ధ్యాన మందిరం వరంగల్, హనుమకొండ ఢ కాజీపేట పట్టణాలకు ఒక నాలెడ్జ్ సెంటర్ గా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ డిప్యూటీ ఇంజనీర్ శ్రీ మధుసూదన్ రెడ్డి శ్రీ రామకృష్ణుల జీవిత చరిత్రను సవివరంగా వివరించి సత్యానికి వారు ఇచ్చిన ప్రాధాన్యతను తెలియజేశారు. భగవాన్ శ్రీ రామకృష్ణు ల జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని గాంధీ మహాత్ముడు హరిజనోద్యమాన్ని చేపట్టారని తెలియజేశారు. ఆధ్యాత్మికత సిద్ధాంతాలలో, రాద్ధాంతాలలో ఉండదని అది ఆచరణాత్మకంగా ఉండాలని ఒక మనిషిని ఉన్నతమైన మనీషిగా తీర్చిదిద్దేదే మతం అని, మతానికి ఒక ఆచరణాత్మక విలువను చేకూర్చారని తెలియజేశారు. ప్రముఖ చార్టెడ్ అకౌంట్ శ్రీ చంచల్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి మనిషిలో, చరా చర జీవజాతిలో దైవాన్ని చూడాలనే శ్రీ రామకృష్ణుల ఆశయాలను పాటిస్తే ఈ ప్రపంచంలో ఎటువంటి కలహాలకు తావుండదని తెలియజేశారు. ప్రముఖ యోగా గురువు రిటైర్డ్ లెక్చరర్ శ్రీ వేదం సత్యనీ గారు మాట్లాడుతూ పంచేంద్రియాలను అదుపులో ఉంచుకొని సాధన చేస్తే ఈ కలియుగంలో కూడా



భగవంతుని దర్శించడం ఆచరణ సాధ్యమని భగవాన్ శ్రీ రామకృష్ణుల జీవితమే మనకు దిక్సూచి అన్నారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీ సౌమిత్రి లక్ష్మణాచార్య గారు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణులు జగద్గురు అని తన సాధనా సంపత్తిని మొత్తాన్ని తన ప్రియ శిష్యుడైన స్వామి వివేకానందకు ధారపోసి ఈ ప్రపంచానికి ముఖ్యంగా భారతదేశానికి నూతన జవసత్వాలను చేకూర్చారని తెలియజేశారు. నరేంద్రనగర్ తొమ్మిదవ తరగతి విద్యార్థి చిరంజీవి రాణా హర్షిత్ భగవాన్ శ్రీ రామకృష్ణుల అవతారంలో ఏకపాత్రాభినయాన్ని చక్కగా పోషించారు. సేవా సమితి భక్తులు నరేంద్ర దంపతుల కుమార్తె హాసిని సాంప్రదాయక నృత్యం ప్రదర్శన ఆహ్వానితులను ఎంతగానో అలరించింది. ఇప్పటికే సేవా సమితి ధర్మకర్త అయిన ఎన్నారై అరుసం రవీంద్రనాథ్ చెల్లెలు రేవతి సేవా మందిర్ నిర్మాణం కొరకు యాభై రూపాయల చెక్కును అందజేసి తమ దాతృత్వాన్ని చాటారు. అతిథులకు మూర్తి త్రయం జ్ఞాపికలు బహుకరినైనది. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి జినుగు విష్ణువర్ధన్ రెడ్డి, కోశాధికారి కేవీ రావు, కార్యదర్శి తిరుపతి రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస స్వామి, వరంగల్ వివేకానంద యువ చైతన్య మండలి వ్యవస్థాపకులు విష్ణు, సభ్యులు స్వరూప, రాధిక, అంజనీ దేవి, లక్ష్మీదేవి, అనిత, పార్వతి, వీణ, శైలజ, స్థానిక కాలనీ వాసి రిటైర్డ్ టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. చివరగా భక్తులందరికీ ప్రసాద వితరణతో భక్త సమ్మేళనం జయప్రదమైంది.

# ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ షురూ

హైదరాబాద్ : తెలంగాణలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అనుమతి లేని లేఔట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. సోమవారం నుంచి రిజిస్ట్రేషన్లు మొదలయ్యాయి. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసిన వాటిలో ఇప్పటివరకు 25 లక్షల అప్లికేషన్లు మాత్రమే వచ్చాయి. అందులో 10 లక్షల వరకు చెరువులు, ప్రభుత్వ భూముల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 40 శాతానికి పైగా ప్లాట్లు ఇలా చెరువు, ప్రభుత్వ భూముల్లో ఉన్నట్లు సమాచారం. ఈ తరహా ప్లాట్లు ఎన్నిఉన్నాయో తెలుసుకునే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్లాట్లు ప్రభుత్వం భూమిలో ఉంటే రెవిన్యూ విభాగానికి, చెరువు ఎఫ్‌టీఎల్‌కు 200 మీటర్లు పరిధిలో ఉంటే ఇరిగేషన్ శాఖకు పంపాలని అధికారులు నిర్ణయించారు. వచ్చిన దరఖాస్తులను పైరెండు కేటగిరీలుగా డివైడ్ చేసి సర్వే నెంబరుతో సహా సెంటర్ ఫర గుడ్ గవర్నెన్స్‌కు పంపనున్నారు. 2020 ఆగస్టు 26 కంటే ముందు రిజిస్టర్ చేసిన లే ఔట్లకు ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని ప్రభుత్వం తెలిపింది. అదే ఏడాది అక్టోబర్ 15 లోపు స్వీకరించిన దరఖాస్తులను తీసుకుంటామని వెల్లడించింది. ఎలాంటి లింకు డాక్యుమెంట్లు లేకపోయినా ఓపెన్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం మొదటిది. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ప్రీ-రిజిస్ట్రేషన్ మాడ్యుల్‌ను ప్రభుత్వం రెడీ చేసింది. ఈ అవకాశం ఎల్ఆర్ఎస్-2020 దరఖాస్తుదారులకు మాత్రమే. కొత్తగా అప్లికేషన్లు పెట్టుకోబోతున్నవారికీ ఉందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ జారీ చేసిన సర్క్యూలర్‌లో తెలిపింది. అనధికార లేఅవుట్‌లో 10 శాతం ఓపెన్ ప్లాట్లు ఇప్పటికే అమ్ముడు పోయాయి. దానితో ఎలాంటి సంబంధం లేకుండా ఎల్ఆర్ఎస్-2020 కింద దరఖాస్తు చేసుకున్నా, చేయకపోయినా వాటికి రిజిస్ట్రేషన్ చేయనున్నారు. దరఖాస్తుల పరిష్కారంలో రెవెన్యూ-ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇరిగేషన్ అధికారుల వద్ద 3 లక్షలకు పైగా దరఖాస్తులు, రెవెన్యూ అధికారుల వద్ద మరో మూడున్నర లక్షలకు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు అధికారుల మాట. ఇరుశాఖల అధికారులు పరిశీలించిన తర్వాత మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులువాటిని ఆమోదించనున్నారు. రెగ్యులరైజేషన్ కోసం రెండో దశలో చెల్లించాల్సిన ఛార్జీలకు సంబంధించి సబ్ రిజిస్ట్రార్లకు స్పెషల్‌గా లింకును పంపినట్టు తెలుస్తోంది.

ఏదైనా కారణంతో దరఖాస్తు తిరస్కరణకు గురయితే వినియోగదారుడు చెల్లిన ఛార్జీల్లో 10 శాతాన్ని ప్రాసెసింగ్ ఫీజుగా కట్ చేసి మిగిలిన మొత్తాన్ని తిరిగి చెల్లించనున్నట్లు పురపాలక శాఖ తెలిపింది. మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ ఇవ్వనుంది ప్రభుత్వం. రూల్స్ ప్రకారం వచ్చిన దరఖాస్తులు ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండా ఉన్నవాటిని వెంటనే క్లియర్ చేస్తున్నారు. వాటి తర్వాత ఆటోమేటిక్‌గా ఛార్జీలు జనరేట్ అవుతాయి. సెకండ్ ఫీజును మార్చి 31 లోపు చెల్లిస్తే రాయితీ ఇవ్వనున్నారు. మొత్తం మున్సిపాటీలో దాదాపు 14 న్నర లక్షల దరఖాస్తులు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయిప్రభుత్వ ఉత్తర్వులకు ముందు 4,80 లక్షల దరఖాస్తులను క్లియర్ చేసినట్టు చెబుతున్నారు. గడిచిన ఐదు రోజుల్లో 20 వేల అప్లికేషన్లు క్లియర్ అయినట్టు మున్సిపల్ అధికారుల మాట. ప్రభుత్వ ఆఫీసుకు వచ్చిన వారిని గైడ్ చేసేందుకు జోనల్ ఆఫీసులో ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ఎల్ఆర్ఎస్ అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేందుకు ప్రభుత్వం ఓ లాగిన్‌ను తీసుకొచ్చింది. అప్లికేషన్ సమయంలో సమర్పించని డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలని సూచించింది.

# పోలీసులకు దీటుగా ఎక్సైజ్ శాఖ పని చేయాలి

హైదరాబాద్ : పోలీసులకు దీటుగా ఎక్సైజ్ శాఖ పని చేయాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి అన్నారు. ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు పోలీసులకు దీటుగా పని చేసిడిపార్టుమెంట్కు మంచి పేరు తీసుక రావాలని అయన అన్నారు. సోమవారం ఖమ్మం,కొత్తగూడెం, పెద్దపల్లి,కాగజ్నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు డైరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి చేతుల మీదుగా క్యాష్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్శాఖ (అబ్కారీ భవన్) సమావేశ మందిరంలో జరిగింది. తెలంగాణలో ఎక్సైజ్శాఖ పట్టుకుంటున్న గంజాయిలో 90 శాతం గంజాయిని భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జి ల్లాలో పట్టుకోవడం అనందంగా ఉందన్నారు. ఏఓబీ నుంచి వస్తున్న గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇతర మార్గాల్లో కూడ గంజాయి తరలివెలుతున్న మార్గాలను కనిపెట్టాలన్నారు. ఏపీ, ఒరిస్సాల్లో పండుతున్న గంజాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు వెలుతుందని అన్నారు. నేరస్థులకు శిక్షలు పడినపుడు నిందితులకు నేరం చేయాలంటే భయం వేస్తుందని అన్నారు. గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్, శిక్షణలు పడేవిధాంగా చార్జీషీట్స్ రాయాలని సూచించారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పని తీరు బాగుందని, మరింతగా కృషి చేసి ప్రభుత్వం అదేశించిన రీతిలో గంజాయి, డ్రగ్స్లు లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. ఖమ్మం, కొత్తగూడంలో 72 మందికి, పెద్దపల్లి, సుల్తానాబాద్ నుంచి 8 మందికి, కాగజ్నగర్, నిర్మల్ నుంచి 3 ముగ్గురికి, అపరేషన్ ధూల్పేట్లో భాగంగా ఎక్సైజ్ సూపరింటెంట్ నంద్యాల అంజి రెడ్డి, సీఐలు మధుబాబు, గోపాల్ నగదు రివార్డులను అందించారు.



## కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటాం

**వేద న్యూస్, దామచర్ల :**

దామరచర్ల మండల కేంద్రానికి చెందిన దోరెపల్లి శేఖర్ కుమార్తె దోరెపల్లి దివ్య (19) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వారి కుటుంబాన్ని ఓదార్చి,ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళర్పించారు. వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందించి మృతురాలి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటి రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణం లో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మరియు డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పలుసెంటర్లలో మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పలు సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధించడం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగాయి. గతంలో మాదిరిగా ఐదు నిమిషాల నిబంధనను ఎత్తివేయడం వలన విద్యార్థులలో ఇలాంటి భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి అవకాశం ఇచ్చినట్లయింది. ఐదు నిమిషాల లేటు నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇంటర్మీడియేట్ అధికార్లు ఎత్తివేయడం వలన విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల తోపాటు పలు విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



## పంతులుపల్లి పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం

**వేద న్యూస్, నల్లబెల్లి :**

నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కింద డాక్టర్ భవిత మరియు డాక్టర్ స్వర్ణలత గార్లు విద్యార్థులకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. జలుబు, జ్వరాలతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్‌బిఎస్‌కే వైద్యురాలు డాక్టర్ భవిత మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే ఏకాగ్రత కనబరుస్తూ చదువులో రాణిస్తారని, అందుకు గాను విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి ఆహారం తీసుకుంటూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి, సహోపాధ్యాయులు కునమల్ల రాజన్ బాబు, ఆర్‌బిఎస్‌కే ఫార్మాసిస్టు స్మిత, ఏఎన్ఎమ్ జులేక పాల్గొన్నారు.

## మేము ఎనకటి బీసీలం కాదు..

**మొదటి పేజీ తరువాయి**

మరింత బలోపేతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. చాలా రోజుల నుండి బీసీ బిడ్డలు తన సస్పెన్షన్ ఆర్డర్ పై స్పందించమని అడుగుతున్నారు. అందుకే ఈ రోజు ఈ సమావేశం ఏర్పాటు చేసామని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై పోరాటం చేసిన వారిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి పునాది వేసిన వారిలో తన పాత్ర కీలకమని గుర్తు చేశారు. కచ్చితంగా రాహుల్ గాంధీ ఆశయాలు కొనసాగించడానికి పాటు పెడతానని అన్నారు. తాను ఏపార్టీలోకి వెళ్లడం కానీ పార్టీ పెట్టడం కానీ ఆలోచన చేయలేదని తీన్మార్ మల్లన్న అనే వ్యక్తి కేవలం కాంగ్రెస్ పార్టీలో బీసీ కుల గణన చేస్తామన్న అంశానికి మాత్రమే ఆకర్షతుడై పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. బీసీ వాదానికి కట్టుబడి మాత్రమే తాను పని చేస్తానని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేకే బురిడీ..!

**మొదటి పేజీ తరువాయి:** పన్నాగమని తెలిపారు. వీడియో కాల్స్ చేసి డబ్బులు డిమాండ్ చేసినట్టు వెల్లడించారు. తాను పోలీసులకు రిపోర్టు చేయడానికి కారణం రాష్ట్రంలో ఉండే ఏ వ్యక్తికైనా ఇలాంటి ఫోన్లు వచ్చేటప్పుడు అ ప్రమత్తమై, రిప్లయ్ ఇవ్వకూడదని.. రిప్లయి ఇచ్చి మాట్లాడితే వారు మి మ్మల్ని ట్రాప్ చేసి, వీడియో రికార్డింగ్ చేసి మీ వద్ద నుంచి డబ్బులు లాగుతారని వివరించారు. అలాంటి ఫోన్ కాల్స్ రాగానే ప్రతి ఒక్కరూ పోలీసులను ఆశ్రయిస్తే మంచిదని తెలపడానికి ఫిర్యాదు చేశానని చెప్పారు.

## నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**మొదటి పేజీ తరువాయి:** చేసి వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు ఇగడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులు అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు, లెబుల్ లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, టాస్క్ ఫోర్స్ వరంగల్ ఏసీపీలు మధుసూధన్, నందిరాం నాయక్, టాస్క్ ఫోర్స్ మట్టెవాడ ఇన్స్పెక్టర్లు సార్ల రాజు, తుమ్మ గోపి, ఎస్ఐలు భానుప్రకాశ్, లచ్చయ్య, సాంబయ్య, ఏఏఓ సల్మాన్ పాషా, కానిస్టేబుళ్లు సురేష్, సాంబరాజు, సురేందర్, రమేష్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# వికసిత్ భారత్ యువ పార్లమెంట్-2025లో పాల్గొనండి

**వేద న్యూస్, హైదరాబాద్ :**



ప్రపంచంలోనే భారతదేశాన్ని అత్యంత శక్తి వంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు, భారత యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ వేడుకలు హైదరాబాద్ నోడల్ జిల్లాలో సిటీ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వైస్ ప్రిన్సిపాల్ డా.విప్లవ దత్ శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోస్టర్‌ను బుధవారం కాలేజీలో విడుదల చేశారు డా.శుక్లా. దేశంలోని యువత ఆలోచనలకు, అభిప్రాయాలకు ప్రాధాన్యతను ఇచ్చి, విధాన నిర్ణయాల రూపకల్పనలో యువ దృక్పథాలకు కూడా చోటు కల్పించాలన్న గౌరవనీయ భారత ప్రధాని ఆలోచనలకు రూపమే వికసిత్ భారత్ యువ పార్లమెంటని అన్నారు. యువ పార్లమెంట్ లో పాల్గొన దలచినవారు గూగుల్ మై భారత్ పోర్టల్లో మెగా ఈవెంట్ ను క్లిక్ చేసి నమోదు కావచ్చని అన్నారు. రిజిస్ట్రేషన్ అనంతరం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ గురించి ఏమనుకుం టున్నారనే అంశంపై ఒక నిమిషం వీడియో తీసి అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ కార్యక్రమం మార్చి 9వ తారీకు వరకు ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారిని రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారిని జాతీయ స్థాయికి (పార్లమెంట్) పంపించడం జరుగుతుందన్నారు. వివరాలకు 9494317649, 76185 91249 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్తా, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా.డి.నాగరాజు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సుదక్షణ, డా.కృష్ణ చంద్ర, డా.కె.భాస్కర్, ఐక్యూయేసి కన్వీనర్ డా.నీరజ పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై బుధవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమీక్షించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తి చేసిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిని సమీక్షించి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన లో వేగం పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బల్దియా ప్రధాన కార్యాలయం తో పాటు కాశీబుగ్గ ఖాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సిపిని ఆదేశించారు. వార్డు ఆఫీసర్ లు ప్రతి రోజు 50 దరఖాస్తులను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కోసం సర్వేయర్‌ల సేవలు వినియోగించుకోవాలని కమిషనర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు రజిత, నస్రీన్, ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, యేర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు అందించడం అభినందనీయం

**వేద న్యూస్, సూర్యాపేట :**



సువెన్ ఫార్మా సహకారంతో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉపకార వేతనాలు అందించడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ ప్రశంసించారు. బుధవా రం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఎస్పీ కార్యాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్ షిప్స్ చెక్కులను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఈ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సువెన్ ఫార్మా, అక్షర ఫౌండేషన్ సేవలను వినియోగిం చుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిం చారు. స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో విద్యార్థులు అకాడమీక్ పరీక్షలతో పాటు పోటీ పరీక్షల్లోనూ రాణించాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రావు సూచించారు. ఈ సందర్భంగా సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు చేసిన సైన్స్ ప్రయోగాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విద్య, వైద్యం, వైజ్ఞానిక, సాంస్కృతిక, సామాజిక, కళారంగాల్లో విశేష సేవలను అందిస్తున్నట్లు అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస శృతిరాంకుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సువెన్ ఫార్మా హెచ్ ఆర్ వెంకట రమణ, పీ ఆర్ వో సైదులు, జీవన్, అక్షర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రుద్రంగి కాళిదాసు, పాల్వాయి వెంకన్న, నజీర్ భాషా, అప్పారావు, మర్రు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## బిసి విద్యుత్ ఉద్యోగుల డివిజన్ ప్రెసిడెంట్‌గా బైరి సంతోష్ కుమార్

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ లో విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్ మెన్ గా పనిచేస్తున్నటువంటి బైరి సంతోష్ కుమార్ ను ఇటీవల జరిగిన హన్మకొండ రూరల్ డివిజన్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో డివిజన్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు. సెక్రటరీగా రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గా ఉమేష్, ప్రకాష్, జాయింట్ సెక్రటరీగా జనగాని రమేష్, చీఫ్ అడ్వైజర్ గా సంపత్ లను ఎన్నుకున్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా టీజీ ఎన్పీడీసీఎల్ (తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్) బిసి ఉద్యోగుల అధ్యక్షులు నాగెల్లి సదానందం, కార్యదర్శి నీలారపు రాజేందర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రంగు సత్యనారాయణ, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు తరుణ్ కుమార్, కార్యదర్శి కంచి చంద్రమౌళి, జిల్లా లైసన్ ఆఫీసర్ (అనుసంధాన అధికారి ) ఎన్ కృష్ణ, సుమారుగా 200 మంది కార్మికులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉద్యోగుల, కార్మికుల ముఖ్య సమస్యలైనటువంటి ఈపీఎఫ్ (ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్) టు జిపిఎఫ్ (జనరల్ ప్రావిడెంట్ ఫండ్), మెరిట్ కం సీనియారిటీ, ప్రమోషన్లలో లాంగ్ పానెల్ తదితర సమస్యలను తమ డిమాండ్ గా టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి (చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్) కి, స్టేట్ ప్రెసిడెంట్ కి, బిసి వెల్ఫేర్ అసోసియేషన్ వారికి డిమాండ్ యొక్క ప్రతిని అందజేసినట్లు తెలిపారు.




## పింగిళి శ్రీపాల్‌రెడ్డికి ఘన సన్మానం

**వేద న్యూస్, నల్లబెల్లి :**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డిని ఆ సంఘం నల్లబెల్లి మండల శాఖ తరపున హనుమకొండలోని జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. పీఆర్‌టీయూ టీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు నకిరెడ్డి మహేందర్, ఉడుత రాజేందర్‌ల ఆధ్వర్యంలో మండలానికి చెందిన ఆ సంఘం క్రియాశీల నాయకులు, ఉపాధ్యాయులు శ్రీపాల్ రెడ్డికి పూల బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను, అపరిష్కృతంగా ఉంటున్న ఉపాధ్యాయుల సమస్యలపై మండలిలో మాట్లాడి సమస్యల పరిష్కారం దిశగా ముందుకెళ్లాలని వారు కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో కొట్లాడుతానని ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పింగిళి శ్రీపాల్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు. వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన పీఆర్‌టీయూ నేతలు కూడా శ్రీపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.



## కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారు గడ్డ నందు జనయేత్రి ఫౌండేషన్ సౌజన్యంతో ఫౌండేషన్ సభ్యురాలు ఫేరోజా పుట్టినరోజు పురస్కరించుకొని మార్చి 21 వ తేదీనుండి జరగనున్న పదవతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈకార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్ మాట్లాడుతూ విద్య ఈ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సాధనం అని.విద్య ద్వారా మాత్రమే అన్ని రకాల కలలను సాకారం చేసుకోవచ్చుఅని ప్రతివిద్యార్థి కష్టపడిచదవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మంచి శిక్షణపూర్తిచేసిన ఉపాధ్యాయ బృందం అందుబాటులో ఉంటుందని వారి సలహాలు సూచనలతో పరీక్షలను విజయవంతంగా రాసి మంచి గ్రేడు సంపాదించి జీవితంలో ఉన్నతశిఖరాల వైపు పయనించాలన్నారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు రూ.5వేల నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తామని విద్యార్థులు మంచి గ్రేడు సాధించాలని అభిలాషించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రాంసింగ్, ఎల్లమ్మ, రజని, లక్ష్మి, శ్రీనివాసు, సైదిరెడ్డి,వెంకటయ్య, విద్యార్థులు జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు యాదగిరి, అమీర్ అలీ,షాహిర్, రఫీసీతారాం, హనుమంతు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయాల్లో బ్యాక్ లాగ్ సీట్లకు ప్రవేశం

**వేద న్యూస్, శాయంపేట :**

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతులకు సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాల ,బాలికల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ,7వ,8వ,9వ తరగతి(ఇంగ్లీషు మీడియం) లో ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు బిసి,ఎస్సీ, ఎస్టీ మరియు ఓసి,ఈబీసీలకు చెందిన తెలంగాణ విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకొవచ్చు. ఏప్రిల్ 24 ఆదివారం నాడు జరిగే ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ మరియు రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థిని విద్యార్థుల ఎంపిక జరుగుతుంది. జిల్లాల వారీగా తరగతుల వారి కేటగిరి వారిగా ఖాళీల వివరాలను వెబ్సైట్లో నమోదు చేశారు. పాత జిల్లాల ప్రాతిపదికన ఏ కేటగిరిలో ఖాళీ ఉన్నాయో ఆ కేటగిరికి సంబంధించిన వారే దరఖాస్తు చేసుకోవాలి. www.mjptbcwreis.telangana.gov.inవెబ్సైట్ అందుబాటులో ఉంది. పేమెంట్ గేట్వే ద్వార గాని ఆన్లైన్ ద్వారా గాని రుసుము 150 రూపాయలు చెల్లించాలి. వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో తేదీ 06 -3- 2025 నుండి 31-3- 2025 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073